క్లుప్తంగా

అనాథాశ్రమంలో అన్నదానం



అనాథ పిల్లలతో అన్నదాతలు

నల్లగొండ: పట్టణంలోని చారుమతి చైల్డ్ కేర్ సెంటర్‌లో ఆదివారం జి.పాండురంగారావు స్మారకార్థం ఆయన కొడుకులు కిషన్‌రావు, లక్ష్మణ్‌రావు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరావు, అక్కినెపల్లి నర్సింహారావు, చొక్కళ్ళ హరికృష్ణ, రాజేష్, నిర్మల, నాగసేనారెడ్డి, శ్రీలతలు పాల్గొన్నారు.

పుష్పాంబరి దేవిగా రేణుకా ఎల్లమ్మఅమ్మవారు



అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకుడు

కనగల్: ఆషాడ మాసం సందర్భంగా కనగల్ మండలంలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని పుష్పాంబరి దేవిగా అర్చకులు అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని వడి బియ్యం, చీరలు, బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగోజు మల్లాచారి, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చిట్యాల: హక్కుల సాధనకు కార్మికులు సంఘటితంగా ఉండి సాధించుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాలలో ఆదివారం జరిగిన క్లాత్ అండ్ రెడిమేడ్ షాప్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ నూతన అధ్యక్షుడిగా షేక్ అఫ్జల్, ప్రధాన కార్యదర్శిగా పాలకూరి వెంకన్న, ఉపాధ్యక్షుడిగా మహ్మద్ సయ్యద్, సహాయ కార్యదర్శిగా వీరబోమ్మ సతీష్, కోశాధికారిగా కళ్ళెం మోహన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మంచన రాకేష్, బాగం బద్రీనాథ్, కడారి వెంకన్న, మట్టిపల్లి శ్రీను, కొండె కృష్ణ, గోదాల దానయ్య, పొట్టపత్ని హరీష్, కడారి రఘు, కొత్తూరు రమేష్ ఎన్నికయ్యారు.

లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గం..

నార్కట్‌పల్లి : లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోమ యుగంధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సామ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పోలగోని నరేష్, కోశాధికారిగా పైళ్ల నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎకూరి చిరంజీవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సామ కొండల్‌రెడ్డి, సూరారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని పాత బస్తీలో గల శ్రీకృష్ణ నగర్ యాదవ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పేరం మల్లేష్ యాదవ్ ఎన్నికయ్యారు. 94 ఓట్ల మెజార్టీతో ఎల్లంల యాదయ్యయాదవ్‌పై ఆయన విజయం సాధించారు. శ్రీకృష్ణ నగర్ యాదవ సంఘంలో మొత్తం 456 ఓట్లు ఉండగా 394 ఓట్లు పోలయ్యాయి. అదే విధంగా యాదవ సంఘం యూత్ అధ్యక్షుడిగా ఉడుత సైదులుయాదవ్ 100 ఓట్ల మెజార్టీతో కునుకుంట్ల ఉపేందర్‌పై విజయం సాధించారు. కార్యక్రమంలో యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు గుండెబోయిన మల్లయ్య యాదవ్, పండగ నాగరాజు, జై లింగస్వామి, మండలి నాగరాజు, పండుగ వెంకన్న, పేరం సైదులు, గంగయ్య, పి.లింగయ్య, మద్ది ఎల్లయ్య, లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తకు నివాళి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మండలంలోని దోమలపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు తంగెళ్ల గోవర్ధన్ రెడ్డి ఇటీవల మృతి చెందాడు. గోవర్ధన్‌రెడ్డి చిత్రపటానికి ఆదివారం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ మారగోని గణేశ్ పాల్గొన్నారు.

పీర్ల ఊరేగింపు

కనగల్: మండలంలోని శేరి లింగోటం గ్రామంలో పీర్ల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అగ్నిగుండంలోని నిప్పుల మీదుగా పలువురు గ్రామస్తులు నడిచి దూల ఆడి భక్తిని చాటుకున్నారు. ఆదివారం ఉదయం గ్రామంలో ఇమామ్ ఖాసీం సవార్‌ను ఊరేగింపుగా ఇంటింటికి తిప్పారు. భక్తులు సవార్‌కు నీల్లార బోసి దట్టీలు కట్టి, కట్న కానుకలు సమర్పించారు. అనంతరం ఖాసిం సవారును గ్రామ సమీపంలోని బావిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ముతావలీలు ఎండీ అజీజ్, మట్టపల్లి భిక్షం, చిన్న భిక్షం, మాజీ సర్పంచ్ పోషమళ్ల లింగయ్యగౌడ్, కట్టెబోయిన లింగయ్య, ప్రశాంత్, పాల్వాయి కృష్ణయ్య, మహేశ్వరం గోపాల్, మట్టపల్లి మారయ్య పాల్గొన్నారు.

అడ్డగోలుగా స్తంభాల ఏర్పాటు!

- రోడ్డు విస్తరణలో మళ్లీ తొలగించాల్సిందే
- డ్రెయినేజీల నిర్మాణానికి అడ్డువచ్చే అవకాశం
- మున్సిపాలిటీకి అదనపు ఆర్థిక భారం



రామాలయం సమీపంలో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభం



రామాలయం సమీపంలో విద్యుత్ స్తంభం ఏర్పాటుకు రోడ్డుపైనే తీసిన గుంత

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్ నుంచి పానగల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు ప్రస్తుతం రోడ్డు ఇరుకుగా ఉండి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. రామగిరిలోని రామాలయం వద్ద రోడ్డు వెడల్పు చాలా తక్కువగా ఉంది. ఇలాంటి చోట ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ స్తంభాలను రోడ్డు మీదే పాతుతుండడంతో రోడ్డు మరింత ఇరుకుగా మారే అవకాశం ఉంది. జాతీయ రహదారి అధికారులు, మున్సిపల్ అధికారులతో సమన్వయం లేకుండానే ఎక్కడ పడితే అక్కడ స్తంభాలు ఏర్పాటు చేస్తుండడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పానగల్ నుంచి పెద్ద గడియారం సెంటర్ మీదుగా డీఈఓ కార్యాలయం వరకు రోడ్డు వేయాల్సి ఉంది. త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టే అవకాశం ఉంది. ఈ సమయంలో రోడ్డు మీదే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తుండడంతో రోడ్డు విస్తరణకు అడ్డంకిగా మారే అవకాశం ఉంది. టవర్స్‌లాంటి కరెంట్ పోల్స్ వేసే ముందు జాగ్రత్తలు తీసుకోకుండానే పనులు చేపట్టడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. హైదరాబాద్ రోడ్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఎలక్ట్రికల్ బస్సుల చార్జింగ్ స్టేషన్ కోసం ఈ స్తంభాల ద్వారా విద్యుత్ తీగలు లాగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. వివిధ శాఖల అధికారులను సంప్రదించకుండా ఎక్కడపడితే అక్కడి నుంచి విద్యుత్ లైన్ వేయడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీ నిర్మాణం ఎలా..

ట్రాన్స్‌కో అధికారులు శివాజీనగర్ మీదుగా రామగిరి నుంచి కొత్తగా టవర్ లాంటి కరెంట్ పోల్స్ వేస్తున్నారు. ఇలా రోడ్డుపైనే స్తంభాలు వేస్తే జాతీయ రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ నిర్మాణం చేపట్టడానికి స్థలం ఎక్కడ ఉందనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. మున్సిపల్ అధికారులను సంప్రదించకుండానే ఇష్టానుసారంగా ట్రాన్స్‌కో అధికారులు లైన్ వేయడం ద్వారా మున్సిపాలిటీకి, ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశాలు ఉన్నాయి. స్తంభాలను వెనుకకు మార్చాల్సి వస్తే అది మున్సిపాలిటీలకి అదనపు ఆర్థిక భారం కానుంది. ఇష్టం ఉన్న చోట స్తంభాలు ఏర్పాటు చేసి, మళ్లీ వెనుకకు జరపడం ఆర్థిక భారం, వృథా ప్రయాస కానుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ట్రాన్స్‌కో ఎస్ఈకి లేఖ రాస్తాం



నల్లగొండ పట్టణంలో కొత్తగా విద్యుత్ లైన్ వేస్తున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు మా దృష్టికి తీసుకురాలేదు. రామగిరి ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు రోడ్డు మీది వరకు వచ్చినట్లు స్థానికులు మా దృష్టికి తెచ్చారు. డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలంటే ఇబ్బందులు వస్తాయి. కొత్త స్తంభాల ఏర్పాటుపై ట్రాన్స్‌కో ఎస్ఈకి లేఖ రాస్తా.

–సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్

పేదలందరికీ సంక్షేమ పథకాలు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల: చిన్నకాపర్తిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు దశల వారీగా అందుతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, చిన్నకాపర్తి, బోయగుబ్బ, వెలిమినేడు, గుండ్రాంపల్లి, పిట్టంపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జయలక్ష్మి, డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, కంచర్ల వెంకట్‌రెడ్డి, పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు బండ గిరిజ అంజయ్య, కృష్ణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం కిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆ గ్రామానికి చెందిన సీపీఐ, బీజేపీ నాయకులు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. సర్వీస్ రోడ్ల వెంట డ్రెయినేజీలు, బస్‌స్టేజీ నిర్మించాలని, గుండ్రాంపల్లి నుంచి వెల్లంకి గ్రామం వరకు బీటీ డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని, కాళేశ్వరం కాల్వపై అసంపూర్తిగా ఉన్న కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొడిగె సైదులుగౌడ్, పార్టీ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, గ్రామ సహాయ కార్యదర్శి సీమ అంజయ్య, బీజేపీ నాయకులు బొడిగె లక్ష్మయ్య, బుస్సు నర్సింహ, పెద్దగోని అంజన్‌కుమార్, మైల పరమేష్ పాల్గొన్నారు.

కృష్ణశిలతో ఆలయ నిర్మాణం

గట్టుప్పల్ : మండల కేంద్రంలో శివభక్త మార్కెండేయ స్వామి ఆలయ నిర్మాణ పనుల్లో భాగంగా ఆదివారం కృష్ణశిలతో బేస్మెంట్ పనులకు ఆలయ పూజారులు మాడా పాపయ్యశర్మ, శివానందం, విద్యాసాగర్, చెరుపల్లి లక్ష్మయ్యలు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో నిర్మాణ కమిటీ కార్యవర్గ సభ్యులు మార్కండేయ భజన మండలి సభ్యులు, దాతలు పాల్గొన్నారు.

పిల్లలు గణిత శాస్త్రవేత్తలుగా ఎదగాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

రామగిరి(నల్లగొండ): పిల్లలు గణితంలో పట్టు సాధించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి గణిత ప్రాడజీ పోటీల్లో నల్లగొండ సిప్ అబాకస్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఆదివారం నల్లగొండలోని సిప్ అబాకస్ ఇనిస్టిస్యూట్‌లో విద్యార్థులను ఆయన అభినందించి బహుతుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గణితంపై పట్టు సాధించేందుకు అబాకస్ కీలక సాధనంగా పనిచేస్తుందని అన్నారు. నల్లగొండ బ్రాంచ్ హెడ్ భవాని మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 66 ఇనిస్టిట్యూట్‌ల నుంచి 3200 మంది విద్యార్థులు పాల్గొనగా నల్లగొండ నుంచి మొదటిసారిగా 22 మంది పాల్గొన్నారని తెలిపారు. అందులో 11 మంది విజేతలుగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో పల్లా దేవేందర్‌రెడ్డి, కోర్స్ ఇన్‌స్ట్రక్టర్ స్పందన, నవనీత, ఎస్.మనుశ్రీ, యువిన్, విస్మయి, రీయాన్సిక, అభిజ్ఞ, దినేష్, కార్తీక్, దుర్గ వర్మ, రిషిధర్, షణ్ముఖ ప్రియా, కృతిక, నిద్విత్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సబ్సిడీ ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి



ఎరువుల గోదాంను ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల

కట్టంగూర్ : సబ్సిడీపై ఇచ్చే ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజులమాధవరెడ్డి అన్నారు. ఆదివారం కట్టంగూర్ మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల గోదాంను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్‌పీకే అన్ని రకాల ఎరువులు విక్రయించనున్నట్లు తెలిపారు. కార్యక్రమలో మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, పీఏసీఎస్ సీఈఓ బండ మాల్లారెడ్డి, ఏఓ గిరిప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, గట్టిగొర్ల సత్తయ్య, మిట్టపల్లి శివ, బొడ్డుపల్లి సైదులు, ముక్కాముల శేఖర్, రెడ్డిపల్లి స్వామి, కానుగు శ్రీను, చెరుకు చంద్రయ్య పాల్గొన్నారు.

సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

గట్టుప్పల్ : డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్‌లను అరికట్టాలని, రాజీవ్ యువ వికాసం పథకాన్ని వెంటనే ప్రారంభించాలని, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో యువ చైతన్య సైకిల్ యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ నె 24 న నకరేకల్‌లో ప్రారంభమయ్యే యాత్ర ఆగస్టు 2న మిర్యాలగూడ వరకు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు టేకుమట్ల కృష్ణ, ఉపాధ్యక్షులు రావుల వెంకన్న, పరసగోని నితిన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్, రైతు సంఘం మండల అధ్యక్షుడు ముస్కు బుచ్చిరెడ్డి , చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం, యాదయ్య, చంద్రయ్య, జెల్లా శ్రీను, చెరుపల్లి సత్తయ్య, కృష్ణయ్య, శశి తదితరులు పాల్గొన్నారు.

బనకచర్ల జల దోపిడీని అడ్డుకోవాలి

నల్లగొండ టూటౌన్: బనకచర్ల జల దోపిడీని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నల్లగొండలోని పలు సంక్షేమ హాస్టళ్లలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గాదె శివకుమార్, నోముల శంకర్ యాదవ్, వంటల చేతన్, సింగరి శివకుమార్, రాజు యాదవ్, స్వప్న, స్వాతి, రాధిక, దివ్య, సంధ్య పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

శాలిగౌరారం: మూసీనది నుంచి వంగమర్తి, జాజిరెడ్డిగూడెం పరిధిలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మందారి డేవిడ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శాలిగౌరారం మండలంలోని ఊట్కూరు గ్రామంలో ఆదివారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇసుక దోపిడీ యథేచ్ఛగా జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, నాయకులు రవి, జానయ్య, వెంకన్న, శంకర్, నర్సయ్య, చారి, సత్తిరెడ్డి, అయోధ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కట్టంగూర్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



నార్కట్‌పల్లి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993–94 విద్యా సంవత్సరం పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని ఆనంతంగా గడిపారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఆనాటి ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డోకూరి శ్రీనివాసరెడ్డి, దామోదర్‌రెడ్డి, చంద్రయ్య, కె.పద్మయ్య, యాదిరెడ్డి, కత్తుల శంకర్, పూర్వ విద్యార్థులు దోరెపల్లి ఏడుకొండలు, ఐతగోని లక్ష్మీనారాయణ, గంజి అశోక్, నిమ్మనగోటి శ్రీను, ధార సూరయ్య, గాదగోని శ్రీను, మేడి శ్రీను, మంజు భార్గవి, ఎం నర్సింహ, పాండు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి హైస్కూల్‌లో..

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో 1981–82 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చదువుకున్న రోజుల్లోని మధుర జ్ఞాపకాలను ఒకరికొకరు గుర్తు చేసుకున్నారు. 43 సంవత్సరాల తర్వాత వారు కలుసుకోవడంతో ఎంతో సంతోషంగా గడిపారు. సామూహికంగా భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రజ్ఞాపురం రవి, వెంకట్, పటేల్, అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎర్ర వెంకటరెడ్డి, బండారు శ్రీనివాస్, రంగా శ్రీనివాస్, రాధారపు అంజయ్య, బెల్లి దశరథ, శివ, భిక్షం, సత్తయ్య పాల్గొన్నారు.

ఏఎమ్మార్పీ కాల్వలకు మరమ్మతులు చేపట్టాలి



కాల్వను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

కేతేపల్లి: మండల పరిధిలోని ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వకు మరమ్మతులు చేపట్టి రైతుల సాగునీటి అవసరాలు తీర్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్ ప్రభుత్వాన్ని కోరారు. కేతేపల్లి మండల పరిధిలోని ఇనుపాముల శివారులో ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వను ఆదివారం బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎమ్మార్పీ డీ–49 కాలువకు నీరందించే తూము వద్ద ప్రధాన కాల్వకు అడ్డుగా గేట్లు లేకపోవడంతో నీరు సక్రమంగా రావడం లేదన్నారు. దీంతో డీ–49 కాల్వ ఆయకట్టులో చివరి భూములకు నీరందక ఏటా పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఏఎమ్మార్పీ కాల్వ తూములకు గేట్లు ఏర్పాటు చేసి సాగునీటి ఇబ్బందులు తొలగించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎ.అనిత, వి.నాగయ్య, ఇరుగదిండ్ల పద్మ, పోకల రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



కేతేపల్లి : ఆర్థికసాయం అందిస్తున్న రాజ్



శాలిగౌరారం : బాధిత కుటుంబానికి నగదు, బియ్యం అందజేస్తున్న నాయకులు

మర్రిగూడ: మండలంలోని శివన్నగూడ గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న ఇరిగి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీ నీలకంఠ రామస్వామి దేవస్థాన చైర్మన్ రాపోలు యాదగిరి ఆదివారం మల్లయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా మాజీ సర్పంచ్ చిట్యాల సబితాయాదగిరి రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

కేతేపల్లి: మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎడ్ల సైదులు అనారోగ్యంతో నల్లగొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇటీవల ఇంటిని సైతం అమ్మి ఆ డబ్బులతో కుటుంబ సభ్యులు వైద్యం చేయిస్తున్నారు. సైదులు దీన స్థితిని తెలుసుకున్న ప్రాణదాత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మేరుగుమల్ల రాజ్ ఆదివారం సైదులు కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎడ్ల రమేష్, ఎడ్ల ప్రవీణ్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

నగదు, బియ్యం అందజేత

శాలిగౌరారం: మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పీర్నాయకం అనంతరావు ఇటీవల మృతిచెందారు. దీంతో గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం బాధిత కుటుంబానికి రూ.36 వేల నగదుతో పాటు 1.50 క్వింటాళ్ల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గిరగాని రవీందర్, దాసరి వెంకన్న, వడ్లకొండ సైదులు, అంబటి యాకేశ్, భాను, పీర్నాయకం కృష్ణమూర్తి, వెంకటేశ్, సైదులు, హన్మంతు, వీరస్వామి పాల్గొన్నారు.

దరఖాస్తులను త్వరగా పరిష్కరించండి



సమీక్షలో మాట్లాడుతున్న ఆర్డీఓ అశోక్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆర్డీఓ అశోక్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఆదివారం నల్లగొండ తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులపై అధికారులు, సిబ్బందితో ఆర్డీఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు సమీక్షించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. విధుల్లో అలసత్వం వహించొద్దని ఆదేశించారు. తహసీల్దార్ పరశురామ్, ఆర్ఐ ఎండీ.గౌస్, అక్తర్, శంకర్ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులు ఉద్యమాల్లో పాల్గొనాలి

నల్లగొండ టౌన్: ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాల్లో వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులను అందించాలని కోరారు.

అంతర్జాతీయ చెస్ దినోత్సవం



నల్లగొండ పట్టణంలో చెస్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

నల్లగొండ టూటౌన్: అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం నల్లగొండలో చెస్ పోటీలు నిర్వహించారు. జిల్లా సెక్రటరి కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ పోటీలను ఐదు రౌండ్లలో స్విచ్ పద్ధతిలో నిర్వహించామన్నారు. ఛాంపియన్‌గా సాయి కమల్, 2వ స్థానంలో ఇందిర, 3వ స్థానంలో అభిమన్యు నిలిచారని తెలిపారు. విజేతలకు న్యూస్ స్కూల్ కరస్పాండెంట్ అనంతరెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ ఆర్బిటర్ విశ్వప్రసాద్ పాల్గొన్నారు.

ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న సీతారాములు

చండూరు: కల్లుగీత వృత్తిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చొగాని సీతారాములు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం మండల మహాసభ చండూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండ శ్రీశైలంతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గీత వృత్తిలో ఉన్న వారందరికీ కాటమయ్య కిట్లు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చాపల మారయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పామనగుండ్ల అచ్చాలు, ఉప్పల గోపాల్, ధనుంజయ, వెంకటేశం, లింగయ్య, మల్లేష్, లింగస్వామి, భిక్షమయ్య, శంకరయ్య, యాదయ్య, యాదగిరి, నర్సింహ, రామస్వామి, వెంకన్న, వెంకటయ్య , గీత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఒడి బియ్యం వేడుకలు

నకిరేకల్ : మన అమ్మ మన సారె వేడుకలను వనిత శక్తి ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక అలువాల సాంబయ్య–ధనమ్మ ఇంటి నుంచి అమ్మవారి ఒడి బియ్యం, చీర సారె, పసుపు కుంకుమలను తీసుకుని కేతేపల్లి మండలం ఉప్పలపాడు శివారులోని బంగారు మైసమ్మ తల్లికి సమర్పించారు. వనితా శక్తి అధ్యక్షురాలు రావిరాల కవిత ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో స్థానిక కనకదుర్గ ఆలయ చైర్‌పర్సన్ బ్రహ్మదేవర పద్మావతి, వనిత శక్తి ప్రతినిధులు చల్ల రమాదేవి, ముదుదుడ్డ వెంకటలక్ష్మీ, మిర్యాల రజిత, సూదిని విజయ, బోనాల లక్ష్మీ, ఎర్ర ఝాన్సీ, బొబ్బలి సరిత, కొండ సుజాత, మిర్యాల ప్రభ, కైరంకొండ రమా, సూదిని మాలతి, కొండ పద్మ, పానుగోటి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



ఒడి బియ్యం, చీర సారెతో మహిళలు

వైకుంఠధామం ప్రారంభం

గట్టుప్పల్ : మండల కేంద్రంలో ప్రత్యేక గదులతో నిర్మించిన పద్మశాలి వైకుంఠధామాన్ని మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఆదివారం ప్రారంభించారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు నామని జగన్నాథం, తిరందాసు రాములు, ఇడం వెంకటేశం, నామని బుచ్చయ్య, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిశోర్, కర్నాటి శ్రీనివాస్, చెరుపల్లి సత్తయ్య, సామల యాదయ్య, చెరుపల్లి ఆంజనేయులు, జెల్ల మారయ్య, రాపోలు మార్కొండయ్య తదితరులు పాల్గొన్నారు.